విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 14 అక్టోబరు 2025 8 పేజీలు

నూతన సంస్కరణలతో.. నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

– ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ లోతేటి శివశంకర్

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను సాధించే దిశగా నూతన సంస్కరణలను ప్రవేశపెట్టి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఏపీఎస్‌పీడీసీఎల్ నూతన సీఎండీ లోతేటి శివశంకర్ అన్నారు. తిరుపతిలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం సీఎండిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన భవిష్యత్తులో సోలార్ విద్యుత్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి, రివర్స్ పవర్ సాధించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. విద్యుత్ శాఖలో పారదర్శకత, సామర్థ్యం పెంపుదలపై దృష్టి సారిస్తామని అన్నారు.అలాగే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని, అందరూ సమన్వయంతో పనిచేస్తే సంస్థ మరింత అభివృద్ధి సాధిస్తుందని శివశంకర్ అన్నారు.

ఔషధ మొక్కలతో మెరుగైన అవకాశాలు

– సీఈఓ ఆవుల చంద్రశేఖర్

8 లో

భారీ వర్షం

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీవ నది పరివాహ ప్రాంతాల్లోని లోతటి ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. దీంతో ఈ ప్రాంతంలో జనజీవన స్తంభించింది. ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షం కారణంగా విద్యుత్ సరఫరా కూడా అంతరాయం ఏర్పడింది. దీంతో అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

2 లో

- చిత్తూరులో జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- పిడుగు పడి వ్యక్తి మృతి

పిడుగు పాటుతో మృతిచెందిన సతీష్ కుమార్

అధికారుల కళ్లముందే అవినీతి

కరణంవేడు ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం

పట్టించుకోని అధికారులు

సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి ఆగ్రహం

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: బుచ్చినాయుడు కండ్రిగ మండలం కరణంవేడు గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ వర్గాలకు చెందిన నిరుపేద ప్రజలు సంవత్సరాలు తరబడి ఇంటి స్థలం కోసం పోరాటం చేస్తూ ఉన్నా అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంపై సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర, డిఆర్ఓ నరసింహులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.., మండల రెవెన్యూ కార్యాలయం పక్కనే ఉన్న సర్వే నంబర్లు 252, 253, 254లోని ప్రభుత్వ భూములను భత్తయ్య నాయుడు అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి ఫెన్సింగ్ వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. ఈ అన్యాయంపై రెవెన్యూ అధికారులు కళ్లుమూసుకుని ఉండటం తీవ్రమైన నిర్లక్ష్యమని మండిపడ్డారు. పేదలు చిన్న గుడిసె వేసుకుంటే ఆగమేఘాల మీద దానిని కూల్చేసే అధికారులు, కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ కోసం దోచుకుంటున్న వారిపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఇలాంటి అవినీతి

2లో

ఆంధ్ర అండర్ 19 ఉమెన్స్ క్రికెట్ జట్టులో..

జిల్లా క్రీడాకారులకు చోటు

– వైస్ కెప్టెన్‌గా గిరిష్మా సైనిరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ఆంధ్ర ఉమెన్స్ అండర్ 19 క్రికెట్ జట్టుకు తిరుపతి,చిత్తూరు ఉమ్మడి జిల్లా నుంచి 5 మంది క్రికెట్ మహిళా క్రీడాకారులు ఎంపికయ్యారు. అంతేగాక ఆంధ్ర జట్టుకు వైస్ కెప్టెన్ గా తిరుపతికి చెందిన గిరిష్మాసైని రెడ్డి ఎంపిక కావడం గమనార్హం. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 2025 -26 ఉమెన్స్ క్రికెట్ జట్టును ప్రకటించింది జరిగింది.అందులో ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లాకు చెందిన ఎం.గిరిష్మా సైనిరెడ్డి(వైస్ కెప్టెన్), కే.శుభశ్రీ, ఎ. విష్ణు ప్రియ, ఎం. పర్ణిత యాదవ్, ఎం. రుక్సార్ తబ్సుమ్ ఎంపిక కావడం జరిగింది.

2 లో

భారీ వర్షం

(మొదటి పేజీ తరువాయి) ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షంతో నీవా నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో చిత్తూరు నగరంలోని వీరభద్ర కాలనీ, తేనె బండ రోడ్డు, రాజకుడి వీధి, లిల్లీ బ్రిడ్జి ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వర్షం నీరు చేయడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. సోమవారం ఉదయం వరకు కూడా నదీ పరివాహ ప్రాంతాల్లోని నీవా నది ఉధృతంగా ప్రవహించడంతో ఇళ్లల్లో ఉన్న ప్రజలను పోలీసులు రెవెన్యూ నగరపాలక సంస్థ సిబ్బంది జెసిబిలు తాళ్ల సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి నీవా నది పరివాహ ప్రాంతాల్లోని లో తట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి ఒకసారిగా వర్షపు నీరు చేయడంతో అనేక వస్తువులు తడిసి స్థానికులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రాంతంలో వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న నగరపాలక సంస్థ, రెవెన్యూ పోలీస్ శాఖ సిబ్బంది ఆ ప్రాంతాలకు వెళ్లి ప్రజలను జెసిబిల తో సురక్షిత ప్రాంతాలకు తరలించి, ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. నివానది ప్రవాహం పెరిగిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిత్తూరు మండలం అనంతపురం పంచాయతీ జంగాలపల్లి చెందిన సతీష్ కుమార్ అనే వ్యక్తి పిడుగు పాటుకు గురై మృతి చెందాడు. చిత్తూరు నగరంలోని నీ వానది పరివాహ ప్రాంతంలో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి భోజనం తాగునీరు వంటి సదుపాయాలను అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కల్పించారు.

అధికారుల కళ్లముందే అవినీతి

(మొదటి పేజీ తరువాయి) కొనసాగితే సిపిఐ పార్టీ తరఫున ఆ ప్రభుత్వ భూముల్లో జెండాలు పాతి, ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఒక్కో కుటుంబానికి మూడు సెంట్ల చొప్పున సిపిఐ ఆధ్వర్యంలోనే స్థలాలను పంపిణీ చేస్తామని మురళి హెచ్చరించారు.

జిల్లా క్రీడాకారులకు చోటు

(మొదటి పేజీ తరువాయి) వీళ్లు అక్టోబర్ 20 నుంచి 23 వరకు బిసిసిఐ అండర్ 19 ఉమెన్స్ టి20 ఛాంపియన్షిప్ లలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసిఏ) జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్) మాట్లాడుతూ జిల్లా క్రికెట్ జట్టు విజయ పదంలో దూసుకుపోతున్న తరుణంలో మహిళా క్రికెటర్లు మేము ఏమాత్రం తీసిపోము అనే విధంగా జిల్లా నుంచి 5 మంది ఎంపిక కావడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో అంతంత మాత్రంగా ఉన్న సదుపాయాలతోనే మహిళా క్రికెటర్లు ఎంతగానో రాణిస్తున్నారని తెలిపారు. వారి ప్రతిభను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో రానున్న రోజుల్లో తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాకు ఏసీఏ మహిళలకు ప్రత్యేకంగా అకాడమీను కూడా ఏర్పాటు చేయనున్నదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా క్రీడాకారులు ఈ టోర్నీలో గొప్పగా రాణించి రంజీ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చోటు దక్కించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ మేరకు ఏసీఏ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్), చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, సెక్రటరీ మందపాటి సతీష్ యాదవ్, ట్రెజరర్ సీ.జే శివప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ కుమార్, జాయింట్ సెక్రెటరీ కోలాహరి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మురళి యాదవ్, ఎస్.రవి, వెంకట్ రమణ, డి. దివాకర్, గిరి ప్రకాష్, జి. దివాకర్,రాజేంద్రప్రసాద్ శర్మ, మార్కండేయులు, ప్రకాష్ నాయుడు, ఖాదర్ బాషా, వీ.కే. సత్యశ్రీనివాసన్,కోచ్ లు సునీల్, చిన్నబాబు, అనిత, చంద్రిక, పలువురు క్రికెట్ క్రీడాకారులు వారికి అభినందనలు తెలియజేశారు.

సత్యవేడులో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో ప్రభుత్వం నూతనంగా ఎంపిక చేసిన 32 మంది ఉపాధ్యాయులు సోమవారం విధుల్లో చేరారు.కూటమి ప్రభుత్వం గత సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రజలకు వాగ్దానం చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలోనే గత ఏడాది అధికారంలో వచ్చిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేసి మెగా డీఎస్సీ ఈ ఏడాది నిర్వహించింది.ఇందులో భాగంగా మండలానికి 32 మంది ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు కేటాయించారు.ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రాన్ని చేరుకొని వారి నియామక పత్రాలను ఎంఈఓ రవికి అందించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ రవి నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ 32 మంది ఉపాధ్యాయులలో పదిమంది స్కూల్ అసిస్టెంట్లు,మిగిలిన 22 మంది సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఉన్నట్లు పేర్కొన్నారు.సమాజాన్ని సరైన దిశలో నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.చిత్తశుద్ధి అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, సమాజ వికాసానికి బాసటగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

బురద చల్లాలని చూస్తే ఊరుకునేది లేదు..!

- ఇలాంటి చిల్లర రాజకీయాలు ఎప్పుడూ చూడలేదు...!

- వినుత డ్రైవర్ వీడియోపై బొజ్జల వ్యాఖ్యలు..!

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: అనవసరంగా తనపై బురదల్లాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. తమ కుటుంబానిది మచ్చలేని కుటుంబమని అనవసరంగా తనపై బురద చల్లుతున్నారని, ఇలాంటి చిల్లర రాజకీయాలు తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఇంత దిగజారిపోతారా అని మండిపడ్డారు. తమ కుటుంబం 25 ఏళ్ల పాటు రాజకీయ జీవితంలో తమ కుటుంబం ఉందని తన తండ్రి అయిదు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేశారని ఇలాంటి దిగజారి పోయిన రాజకీయాలను తామెప్పుడూ చూడలేదన్నారు. చెత్త రాజకీయాలు చేస్తూ కొత్త సంస్కృతికి శ్రీకారం చుడుతున్నారు. డ్రైవర్ బతికి ఉంటే అన్ని వాస్తవాలు బయటకు వచ్చేవని కానీ అతన్ని హత్య చేసిన వినుత కోట సింపతి కోసం వీడియోలు సృష్టించి ఏఐ ద్వారా పెడుతుందని చెప్పారు. బతికున్న సమయంలో డ్రైవర్ ని ముందు పెట్టుకొని అతని చేత బలవంతంగా బెదిరించి ఇలాంటి వీడియోలు చిత్రీకరించారన్నారు. ఆమె ఎన్నికల్లో తనకు ఏ విధంగా సహకరించక పోయినా తాము పట్టించుకోలేదన్నారు. ఎంతో గౌరవంతో తన ఇంటికి వెళ్లి సహకరించాల్సిందిగా కోరిన ఆమె ఇంటి బయట నుంచి పంపేశారని అదేవిధంగా మాజీ మంత్రి సతీమణి అని చూడకుండా తన తల్లి గారిని కూడా అవమానాలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఏ రోజు ఈ విషయాన్ని బయట వ్యక్తపరచలేదని చెప్పారు. ఆమె తన డ్రైవర్ని హత్య చేసి జైలుకు వెళ్లినా తాను ఏనాడు ఆమెపై విమర్శలు చేయలేదని కూటమి ప్రభుత్వం అంటే క్రమశి క్షణగా కలిసి ఉండాలని ఉద్దేశంతో ఆమె ఎన్ని చేసినా పట్టించుకోలే దన్నారు. ఈ వీడియో పైన పూర్తి స్థాయిలో విచా రణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నిరాధారంగా తప్పుడు ఆరోపణ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. రాజకీయాల్లో ఇంత దిగజారి పోతారా అని మండిపడ్డారు.

15న యువతకు పలు అంశాలలో పోటీలు: కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: వివేకానంద జయంతి సందర్భముగా జరుగు జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యువ జన సర్వీసుల శాఖ ఆధ్వర్యములో యువతకు అనేక అంశాలలో పోటీలు నిర్వహించను న్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారిని జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి పోటీలకు, అదే విధంగారాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయిలో జరిగే జాతీయ యువ జనోత్సవాలకు పంపడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఈనెల 15న ఎస్ వి సెట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ ఆర్ వి ఎస్ నగర్ చిత్తూరు నందు పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థాయి పోటీ అంశాల కూచిపూడి, జానపద నృత్యం సోలో వెస్ట్రన్ డాన్స్ గ్రూపు ఉంటా యన్నారు. జిల్లా స్థాయి పోటీలకు అభ్యర్థులు సొంత ఖర్చులతో పాల్గొనాల్సి ఉంటుంద న్నారు. పోటీలకు సంబంధించిన వాయిద్య పరికరాలు, అలంకరణలు, తదితర వస్తువులు అన్నిం టిని అభ్యర్థులే సమకూర్చు కోవాలన్నారు. జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి, రా ష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయికి ఎంపిక కాబడిన అభ్యర్థులకు ప్రయాణ, భోజన వసతి సదుపాయాలు అన్ని యువజన సర్వీసుల శాఖ అందించడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొను యువతీ యువకుల వయస్సు 15 నుండి 29 సంవత్సరాలు మాత్రమే ఉండాలని, రాష్ట్రస్థాయి పోటీలు 2025 నవంబర్ నెలలో, జాతీయ స్థాయి పోటీలు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 2026 జనవరి నెలలో ఢిల్లీలో జరుగు జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 8347711687, 0877-2286921 నందు సంప్రదించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే యువజనోత్సవాలలో యువతి, యువకులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

కొనసాగుతున్న అక్రమ కట్టడాలు

- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు



విశాలాంధ్ర - వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిన్న పాండూరు పంచాయతీ వి కే ఆర్ వై గిరిజన కాలనీ వద్ద అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల వి కె ఆర్ వై గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు.. అయితే తాసిల్దార్ కు అందిన ఫిర్యాదుల మేరకు పనులను నిలుపుదల చేసి రెవిన్యూ అధికారుల ద్వారా బోర్డు పెట్టించారు.తాజాగా వికేఆర్వై కాలనీ కూడలి నుండి హీరో పరిశ్రమకు వెళ్లే మార్గంలో కుడిచేతివైపుగా ఉన్న కొబ్బరి బోండా కొట్టు ను రాత్రి వేళలో అక్రమంగా ఇంటి స్థలాన్ని ఓ కబ్జాదారుడు నిర్మాణాలను దర్జాగా చేపడుతున్నారు.ఈ ఆక్రమణదారు లకు కొందరు దళారులుగా ఉంటూ కమిషన్లు తీసుకుని రెవెన్యూ అధికారులకు కాసులు అందిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఇంత జరుగుతున్నా..నియంత్రించాల్సిన రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వారు వ్యవహరిస్తుండటం ఈ అనుమానాలకు బలం చేకూరుతుంది..అంతేగాక పట్టపగలే నిర్మాణాలు జరుగుతున్నా.. రెవిన్యూ అధికారులు నుండి ఏమాత్రం స్పందన లేదు.అక్రమ నిర్మాణాలను ఆక్రమణలను అడ్డుకునేందుకు రెవెన్యూ అధికారులు ఇద్దరు సిబ్బందిని అక్కడే ఉండి పర్యవేక్షించాలని ఆదేశించిన.. అక్రమ నిర్మాణాలు సాగుతుండటంతో రెవెన్యూ అధికారుల అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతోంది . ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామస్థాయిలో ఇలాంటి భూకబ్జాదారుల్ని నియంత్రించాలని కోరుతున్నారు.

జగనన్న కాలనీ సమస్యలను పరిష్కరిస్తా: ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి

- ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు రామలింగయ్య కాలనీ వద్ద ఉన్న జగనన్న లేఔట్ లోని సమస్యలను పరిష్కరిస్తామని స్థానిక టీడీపీ నాయకులు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు జగనన్న కాలనీ లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు.అనంతరం కాలనీ వాసులు పలు సమస్యలను తెలియచేశారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లసిరి శ్రీనివాసు లు రెడ్డి , శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ శివ కుమార్ , కాలనీవాసులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I **BEERAM SUDARSHAN** (Old Name) S/o Late **B.CHENGAIAH** R/o Door No:20-1-91E, Maruti Nagar, Korlagunta, Opp. Electrical Office, Tirupati Urban, Tirupati (D.T), PIN: 517501. I changed my name to **BEERAM SUDHARSHAN.** Henceforth, I will be known as **BEERAM SUDHARSHAN.**

వైయస్సార్ పార్టీ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం సరఫరా

టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్ తన కార్యాలయం నందు సోమవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ మద్యం కేసులో పట్టుబడిన వారంతా వైయస్సార్ పార్టీ నుండి టిడిపిలోకి వలస వచ్చినవారే కానీ ఏ సీనియర్ టిడిపి నాయకుడు మద్యం కేసులో పట్టుబడలేదన్నారు గత వైసిపి ప్రభుత్వం లో కల్తీ మద్యం తయారు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైన్ షాపుల్లో అమ్మి కోట్లాది రూపాయలు దండుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు ఆ కోట్ల రూపాయలు దండుకోవడం వల్లే ఈరోజు వైసీపీకి చెందిన ముఖ్య నేతలు అంతా జైల్లో మగ్గుతున్నారన్నారు ఆనాడు ఈ కల్తీ మద్యం వలన వేల మంది రాష్ట్ర వ్యాప్తంగా ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగిందన్నారు మొన్నటికి మొన్న చౌడేపల్లి ప్రాంతంలో గుప్త నిధులు తవ్వకాలు చేపడుతూ చౌడేపల్లె మండలానికి చెందిన వైసిపి ముఖ్య నేతలు అంతా పట్టుబడ్డం జరిగిందన్నారు అవినీతికి కల్తీ మద్యం తయారీకి కేరాఫ్ వైఎస్ఆర్ పార్టీ అంబాసిడర్ గా భావించాలన్నారు ఈరోజు ఏమి తెలియని అమాయకుల్లాగా మండల ఎక్సైజ్ కార్యాలయాలు వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతున్న వైసీపీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు ఈ కార్యక్రమంలో మోహన్ నాయుడు అనిల్ వెంకటేష్ గోపి పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన చెరకు రైతులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను సోమవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో కార్వేటి నగరం, శ్రీ రంగరాజపురం మండలాలకు చెందిన చెరకు రైతులు చెరకు మద్దతు ధర పెంచవలసిందిగా రైతు రాజేందర్ నాయుడు, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్, జిల్లా రైతు సంఘ అధ్యక్షులు నగలపాటి నాగేశ్వర్ రాజు మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్ లు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రక్క రాష్ట్రమైన తమిళనాడు ప్రభుత్వం రైతులకు చెరకు మద్దతు ధర టన్నుకు నాలుగు వేల రూపాయలు ఇస్తున్నారని కలెక్టర్కు వివరించారు. ఆ ధర ఇక్కడ వచ్చేటట్లు చూడాలని రైతులు కోరారు. అనంతరం కలెక్టర్ సుమిత్ కుమార్ ను శాలువ కప్పి సన్మానించారు . ఈ కార్యక్రమంలో సోమశేఖర్ నాయుడు, చంద్ర మౌళి రెడ్డి, హరిబాబు, గోవిందరాజు, కిషోర్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, తదిత రరైతులు పాల్గొన్నారు .

శ్రీ కోదండరామస్వామివారికి వైభవంగా పవిత్ర సమర్పణ

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి శ్రీ కోదండరామస్వా మివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పవిత్ర సమర్పణ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి కొలువు నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ ద్వార పూజ, కుంభారాధన, హొ మం, లఘు పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. అనంతరం మూలవర్లకు, ఉత్సవర్లకు, 12 మంది ఆళ్వార్లు, శ్రీ భక్త ఆంజనేయ స్వామివారు, శ్రీ విష్వక్సేనులవారికి, శ్రీ గరుడాళ్వార్‌కు, యాగశాలలోని హొమగుం డాలకు, బలిపీఠానికి, ధ్వజస్తంభానికి, విమానగోపురానికి పవిత్రాలు సమర్పించారు. సాయంత్రం 6 గంటల నుండి ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ఇన్‌స్పెక్టర్‌మునిహరిబాబు,ఆలయఅర్చకులు,అధికారులు భక్తులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మృత్యుంజయస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మృత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతిపూజ, కలశ స్థాపన పూజలు చేశారు. అనంతరం స్వామి వారికి చందనం, నారికేళ్ల, పసుపు, కుంకుమ, విభూధి వంటి వాటితోఅభిషేకాలు చేశారు. అనంతరం సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులుచెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అ్యధికారులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ సారా నియంత్రణకై కదం తొక్కిన వైఎస్ఆర్‌సీపీ నేతలు

- ర్యాలీగా ఎక్సైజ్ కార్యాలయం వద్దకు చేరుకున్న పార్టీ నేతలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో కల్తీ సారా నియంత్రణకై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కదం తొక్కారు. కల్తీసారా, బెల్టు షాపుల నిర్వహణ, గుడి, బడి అన్న తేడాలు లేకుండా 24 గంటలు మద్యం అమ్మకాలు సాగించడాన్ని వ్యతిరేకిస్తూ చంద్రగిరిలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అంతకు ముందు ర్యాలీగా వెళ్లిన చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడెక్కడ నకిలీ మద్యం బయటపడింది, అందులో పాత్రదారులైన టీడీపీ నేతలు ఎవ్వరు అన్న విషయాలను ప్రజలందరికీ తెలిసేలా ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఎక్సైజ్ కార్యాలయం వద్దకు చేరుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొంత సేపు ప్రభుత్వ తీరుకు వ్యతిరేఖంగా నిరసన వ్యక్తం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని ములకలచెరువులో పెద్ద ఎత్తున నకిలీ మద్యం మూలాలు బయటకు రావడం, అదంతా చేసిన వ్యక్తులు అధికార టీడీపీకి చెందిన వారు కావడం చూస్తుంటే ఇలాంటి నకిలీ మద్యం తయారీ కేందాలు ఇంకా ఎక్కడెక్కడ వున్నాయో అన్న విషయాలు బయటకు రావాలంటే ఈ వ్యవహారాన్ని సీబీఐకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో బెల్టు షాపులు పర్మిట్ రూమ్‌లకు అవకాశం లేకుండా ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడిపించిందన్నారు. అంతేకాక 3శాతం దుకాణాలు మాత్రమే ఏర్పాటు చేయడం వల్ల మద్యం విక్రయాలు కూడా బాగా తగ్గించడం జరిగిందన్నారు. అలా చేయడం వల్ల చాలా వరకు మద్యాన్ని ప్రజలకు దూరం చేయడం జరిగిందని, తద్వారా క్రైం రేటు కూడా భారీగా తగ్గించే అవకాశం కలిగిందన్నారు. అయితే ఈ ప్రభుత్వం గద్దెనెక్కిన తరువాత గత మద్యం పాలసీలను రద్దు చేసి ప్రైవేటు వ్యక్తులకు మద్యం అమ్మకాలు చేసుకునే అవకాశం కల్పించడం, విచ్చలవిడిగా మద్యం దుకాణాలు, బార్లు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించడం వల్ల మద్యం ఏరులై పారుతోందన్నారు. గుడి, బడి అని లెక్క లేకుండా ఎక్కడ పడితే అక్కడ మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారని, కోట్ల రూపాయలు సంపాదనే లక్ష్యంగా పెట్టుకుని మద్యం దుకాణాలకు అడ్డ గోలుగా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో ఒక బెల్టు షాపు పెట్టి మద్యంను నిత్యావసర సరుకుగా మార్చేశారన్నారు. మద్యం దుకాణాలకు అనుబంధంగా బెల్టు షాపులు పెట్టించి అధిక ధరలకు అమ్ముతూ పేదల జేబులు గుల్ల చేస్తున్నారన్నారు. అంతేకాక నకిలీ మద్యంతో మందు బాబుల ప్రాణాలకు అపాయం తెచ్చిపెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే చంద్రగిరి నియోజక వర్గంలో వంద బెల్టు షాపులను గుర్తించడం జరిగింది. ఆ వివరాలు అన్నీ ఎక్సైజ్ అధికారులకు ఇవ్వడం జరిగింది. కల్తీ మద్యం, బెల్టు షాపులు నియంత్రణకై వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున పోరాడుతూనే ఉంటామన్నారు. చివరగా ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీసిటీలో శ్రీతులసి ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-సత్యవేడు: శ్రీసిటీలో నూతన ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి సోమవారం ఉదయం భూమి పూజ జరిగింది.శ్రీ తులసి ఆయుర్వేద ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎన్.శివ ప్రసాద్ ఆధ్వర్యంలో లాంఛనంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ హాజరయ్యారు.మొదటి దశలో రూ.75 లక్షల పెట్టుబడితో 10 పడకలు,ప్రత్యేక అవుట్‌పేషెంట్ సేవలతో వచ్చే ఉగాది నాటికి ఈ ఆసుపత్రి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని డా. శివ ప్రసాద్ తెలిపారు.ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడమే కాకుండా,జాతీయ లక్ష్యమైన 'స్వస్థ భారత్' చొరవను ఇది ముందుకు తీసుకువెళ్తుందని పేర్కొన్నారు.ఈ ఆసుపత్రిలో పంచకర్మ, ప్రసూతి తంత్ర (ప్రసూతి స్త్రీసంబంధిత వ్యాధులు),కాయచికిత్స (సాధారణ వైద్యం) వంటి ప్రత్యేక విభాగాలు ఉంటాయన్నారు. భవిష్యత్తులో అవసరాన్ని బట్టిడయగ్నస్టిక్ ల్యాబ్, పంచకర్మ,క్షారసూత్ర చికిత్స,యోగ,వెల్‌నెస్ సౌకర్యాలు,సంతానోత్పత్తి, రుమటాలజీ,లైఫ్‌స్టైల్ సంబంధిత వ్యాధులు,చర్మ,సౌందర్య చికిత్సల విభాగాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా నిరీషా మాట్లాడుతూ సాంప్రదాయ ఆయుర్వేద జ్ఞానాన్ని ఆధునిక వైద్య విధానాలతో సమన్వయం చేస్తూ శ్రీతులసి ఆయుర్వేద ఆసుపత్రి శ్రీసిటీలో సమగ్ర ఆరోగ్య కేంద్రంగా ఎదుగుతుందని వ్యాఖ్యానించారు.శ్రీసిటీ సహజ సిద్ధ అనువైన వాతావరణం దీనికి అత్యంత అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

ఘనంగా శ్రీపరాశరేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

ముఖ్య అతిథులుగా డాలర్స్ దివాకర్ రెడ్డి, సిఆర్ రాజన్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు, యోగిమల్లవరం శ్రీ కామాక్ష్యంబ సమేత శ్రీపరాశరేశ్వరస్వామి వారి దేవస్థానంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, టిడిపి చిత్తూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా తిరుచానూరు యోగి మల్లవరం సర్కిల్ నుంచి భక్తులు, కూటమి నాయకులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఊరేగింపుగా నడుచుకుంటూ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయ మూలవిరాట్ వద్ద పూజారుల ఆశీర్వాదంతో ఆలయ అధికారులు, నాయకుల సమక్షంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, సిఆర్ రాజన్‌లు మాట్లాడుతూ.., శ్రీపరాశరేశ్వ రస్వామి ఆలయం అత్యంత పురాతనమైనది. ఈ దేవాలయ అభివృద్ధికి నూతన కమిటీ నియామకం శుభప్రదమైంది. దాతలు, భక్తులు కలిసి ఈ ఆలయాన్ని మరింతగా అభివృద్ధి పరచాలన్న సంకల్పంతో ఉన్నామని తెలిపారు. కూటమి ఆధ్వర్యంలో నియమించబడిన ఈ కొత్త కమిటీ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ముందుకు తీసుకెళ్తుందని, భక్తుల సౌకర్యాల అభివృద్ధికి, పండుగల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి అనేకమంది దాతలు ముందుకు వస్తున్నారని దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకెళుతుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు అమిలినేని మధు, సింగిల్ విండో చైర్మన్ మధు శేఖర్, తెదేపా మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి, మోహన్ రెడ్డి, దామినేడు రమేష్, బిరుదాల భాస్కర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు భారీ సంఖ్యలో హాజరై ధర్మకర్తలకు ఆశీర్వచనాలు అందజేశారు.

కల్తీ మద్యం అరికట్టాలి : వైసీపీ

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో ఉన్న కల్తీ మద్యాన్ని అరికట్టాలని కోరుతూ పుంగనూరు పట్టణ మరియు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు సోమవారం రోజున పట్టణంలో ర్యాలీగా వెళుతూ స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగ కల్తీ మద్యం ఏరులై పారుతు ప్రజా ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడని విధంగా మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. టిడిపి పార్టీ నాయకులే కల్తీ మద్యం తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైన్ షాపులకు సప్లై చేస్తూ కోట్ల రూపాయలు దండుకున్నట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. ములకలచెరువులోటిడిపి పార్టీ నాయకులు కల్తీ మద్యాన్ని డంపింగ్ చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబట్టడం జరిగిందన్నారు. ప్రధాన ముద్దాయిలుగా ఉన్న వారంతా టిడిపి పార్టీ చెందినవారుగానే విచారణలో బయటపడింది అన్నారు స్వయంగా టిడిపి పార్టీ అధినేత ఆదేశాలతోనే ఈ కల్తీ మద్యం రాష్ట్రంలో సప్లై అవుతుందని మేము ప్రధానంగా ఆరోపిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కల్తీ మద్యం తయారీ వాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప మున్సిపల్ చైర్మన్అలీమ్ భాష వైసిపి మాజీ చైర్మన్ ఫక్రుద్దీన్ షరీఫ్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి నాయకులు జంగారెడ్డి రాజశేఖర్ రెడ్డి రాజేష్ శ్రీనివాసులు చంద్రారెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ కార్యాలయ ఆవరణలో చెకుముకి గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం మండలం విద్యా వనరుల కేంద్రం నందుజన విజ్ఞాన వేదిక గత 35 సంవత్సరాలుగా విద్యార్థులలో సైన్స్ పట్ల మక్కువ పెంపొందించడం కొరకు నిర్వహిస్తున్నటువంటి చెకుముకి సైన్ సంబరాల గోడ పత్రికలను మండల ఈ విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్ ల ద్వారా ఆవిష్కరించారు. ఈ పోటీ పరీక్షలు పాఠశాల స్థాయిలో అక్టోబర్ 18వ తేదీన మండల స్థాయిలో నవంబరు ఒకటవ తేదీన, జిల్లాస్థాయిలో నవంబర్ 23వ తేదీన రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12 13 14 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక కన్వీనర్ వేణుగోపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునీంద్ర, వేణుగోపాల్ రెడ్డి, కన్నయ్య, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే కల్తీ మద్యం: టిడిపి

విశాలాంధ్ర - కార్వేటినగరం : వైసిపి ప్రభుత్వం లోనే కల్తీ మద్యం తాగి రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు కోల్పోయారని మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ అన్నారు. సోమవారం ఎక్సైజ్ కార్యాలయం ఆవరణ నందు వారు మాట్లాడుతూ 2019-2024 వరకు వైసీపీ ప్రభుత్వమే కల్తీ మధ్యనే అమ్మి ఎన్నో పేద కుటుంబాలను గాలిలో కలిసిపోయా రని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో గ్రావెల్లో అవినీతి మధ్యములోనూ కల్తి జరిగిందని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్యం ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలన్నారు. కల్తీ మద్యం తయారుచేసింది వైసిపి వారిని వారే కల్తీ మద్యంపై సీఐ కి వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రాజు, బీసీ సంఘ అధ్యక్షులు రవి యాదవ్, ఎమ్మెల్యే సోదరులు వీ రాజా, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, మండల తెలుగు యువత అధ్యక్షులు మురళీమోహన్,, పవన్ కుమార్, షేక్ సందాని, డంక నియాజ్, యాకూబ్, రెహమాన్, చంగల్ రాయులు, లక్ష్మణ రాజు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతను నివారించండి :తలపా దామోదరం రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రానున్న రబీ సీజన్‌లో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్‌రెడ్డి కోరారు. సోమవారం శ్రీకాళహస్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ రెడ్డిని వినతి పత్రం అందజేయడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా అంధక పక్క రాష్ట్రమైనటువంటి తమిళనాడు(పల్లిపట్టు) నుంచి యూరియా కొనుగోలు చేస్తున్నారని దానివల్ల రైతులకు పెట్టుబడులు అధికం అవుతున్నా యని కావున రాబోవు రబ్బీ సీజన్ దృష్ట్యా రైతులకు యూరియా కొరతను నివారిస్తూ రైతులను ఆర్థిక నష్టాల నుండి వారిని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

- అక్టోబరు 10 నుంచి నవంబరు 22 వరకు రచ్చబండ

- చంద్రగిరిలో నేతలకు దిశ, నిర్దేశం చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: గత ప్రభుత్వంలో నిర్మించిన కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, యథేచ్ఛగా సాగుతున్న కల్తీ మద్యం విషయాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లడానికి పార్టీ కేంద్రకార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు చేపట్టే ప్రజా ఉధ్యమానికి ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచించారు. చంద్రగిరి పట్టణంలోని వైఎస్ఎంఆర్ కల్యాణమండపంలో సోమవారం జరిగిన ప్రజా ఉధ్యమ సన్నాహక సభకు హాజరైన పార్టీ శ్రేణులకు ఆయన దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అన్యాయాలతో పాటు వైద్య విద్యను పేద ప్రజలకు దూరం చేసిన విధానాలను ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా కృషి చేయాలన్నారు. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి, గవర్నర్‌కు సమర్పించనున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారన్నారు. అందులో భాగంగా ప్రతి నియోజకవర్గం నుంచి 60వేల సంతకాలు సేకరించాల్సి ఉందని, అందులో చంద్రగిరి నియోజకవర్గం గడువులోపల పూర్తి చేయడానికి అందరూ సన్నద్ధం కావాలన్నారు. పేద వారికి మెరుగైన వైద్యం, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించే అవకాశం వున్న ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేయడం దారుణమన్నారు. జగనన్న పాలనలో బడుగు, బలహీన వర్గాలతో పాటు ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉచితంగా వైద్యవిద్య అభ్యసించేందుకు వీలుగా 17 మెడికల్ కాలేజీలను కట్టించారన్నారు. అందులో 5 కళాశాలలను ప్రారంభించి తరగతులు నిర్వహిస్తుండగా మరో 12 కాలేజీలు నిర్మాణంలో వివిధ దశల్లో ఆగిపోయాయన్నారు. ఆ పనులు పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకువస్తే పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు లభిస్తాయని, ఆ కాలేజీలకు అనుబంధంగా నడిచే ఆసుపత్రుల్లో నెలకు ఒక లక్ష మంది వైద్యం చేసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. అలాంటి కళాశాలలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించి పేదలకు అన్యాయం చేస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో పటు ప్రజలను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అందుకే కోటి సంతకాల సేకరణతో ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామంలోకి వెళ్లి 500 నుంచి 600మందిని కలసి మెడికల్ కాలేజీలు ప్రయివేటు పరం చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించి సంతకాలు సేకరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా చంద్రగిరి నుంచి ముందుగా పూర్తి చేసేవారమని, ఈ కోటి సంతకాల విషయంలో కూడా ఇచ్చిన గడువు కంటే ముందే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

-పోస్టర్ల ఆవిష్కరణ: ప్రభుత్వ వైద్య కళా శాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్‌ను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. వైసిపి అధినేత జగన్ సూచనల మేరకు ప్రతి పంచాయతీలో సంతకాల సేకరణ జరగాలన్నారు. మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం చేస్తున్న తప్పుడు విధానాన్ని అందరికీ అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండాలలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ నాయకులు, రాష్ట్ర పార్టీ నాయకులు, పలువురు ఎంపీపీలు, వైస్ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధినివారణ టీకాలు తప్పనిసరి

విశాలాంధ్ర - కార్వేటినగరం : పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిని అసిస్టెంట్ డైరెక్టర్ వాసు అన్నూర్ పశువైద్యాధికారి కృష్ణా ఆదేశాల మేరకు జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా గాలికుంటు వ్యాధి సోకిన పశువులు ఉచితంగా ఇంటి వద్దనే చికిత్స అందించినట్లు తెలిపారు ఇందులో భాగంగా కార్వేటినగరం మండలం ఎర్రమరాజుపల్లి పంచాయతీలో పశువులకు ఉచితంగా 120 టీకాలు వేసినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందిలు శరణ్య, రాజా ,మురళి ,పాల్గొన్నారు..

సీపీఆర్‌పై అవగాహన

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంజీఎం ఆస్పత్రి సహకారంతో సీపీఆర్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఎంజీఎం విద్యాసంస్థల వద్ద సీపీఆర్ వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఎంజీఎం అస్పత్రి డైరెక్టర్, గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ గుండె కొట్టుకోవడం అగిపోయినపుడు, మెదడు, ఇతర మ ఖ్యమైన అవయవాలకు సరిగా రక్తప్రసరణ జరగనపుడు మనిషి చనిపోయే ప్రమాదం ఉన్నపుడు సీపీఆర్ చేయడం వల్ల ప్రాణం కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో సీపీఆర్ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరన్ని పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమ లో వైద్యులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

వాతావరణంలో మార్పు వచ్చింది అప్రమత్తంగా ఉండండి

- కమ్యూనిటీ హెల్త్ అధికారి అన్నపూర్ణ

విశాలాంధ్ర - రేణిగుంట: వాతావరణంలో మార్పు వచ్చింది అప్రమత్తంగా ఉండాలని కమ్యూనిటీ హెల్త్ అధికారి అన్నపూర్ణ తెలియజేశారు. సోమవారం కృష్ణయ్య కాలవ నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో పాటు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణంలో మార్పు వచ్చింది ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్లు నిల్వ ఉండటం ద్వారా. వ్యాధులు వచ్చే అవకాశాలుఉన్నాయన్నారు. ఐదు రోజులకు మించి మురికి నీటు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలన్నారు. కాశి వడపోసిన నీళ్లు మాత్రమే తాగాలన్నారు. వారంలో ఒకరోజు "ఫ్రైడే డ్రై డే"కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివ శంకర్, ఆరోగ్య కార్యకర్త, ఎం ఎల్. హెచ్ .పి అనూష,.ఏ.ఎన్.ఎం.ఉమా, ఆశా కార్యకర్త, సుమలత గ్రామస్తులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా టపాసులు అమ్మితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి సర్కిల్ పరిధిలోని (వెంకటగిరి బాలాయపల్లి మరియు డక్కిలి మండలం లు ఎవరైనా లైసెన్స్ లేకుండా తపాషాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటరమణ తెలియజేశారు. సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా జాగ్రత్తలలో భాగంగా ఎవరైనా లైసెన్స్ లేకుండా మందుసామాగ్రి అమ్మిన అక్రమంగా నిల్వ ఉంచినా, విక్రయించినా మరియు తయారీ చేసిన వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయి. ఎవరైనా అట్లు సమాచారం తెలిసినయెడల వారు 112 కి డైల్ చేసి విషయం చెప్పగలరు లేదా దగ్గర లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి సమాచారం తెలుపవచ్చు.వారి వివరాలు గొప్యంగా ఉంటాయి.

కల్తీ మద్యం నియంత్రించాలని వైసిపి నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: కల్తీ మద్యం నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సోమవారం చిత్తూర్ నగరంలో వైసిపి ఇన్చార్జ్ విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వివేకానంద సర్కిల్ నుండి అర్బన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా పలువురు వైసీపీ నేతలు మాట్లాడుతూ నేడు కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడగా కల్తీ మధ్య విక్రియాలు కొనసాగుతున్నాయని తద్వారా అనేకమంది బలవుతున్నట్లు చెప్పారు. స్థానిక టిడిపి నేతలు కల్తీ మద్యాన్ని విక్రయిస్తుంటే కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తున్నట్లు ఆరోపించారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిశాయన్నారు. కల్తీ మద్యంవ్యవహారంలో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్వీయూ ఉపకులపతిని కలిసిన ఎన్ఎమ్ఆర్ అసోసియేషన్ ప్రతినిధులు

విశాలాంధ్ర-తిరుపతి: ఎస్వీయూ ఎన్ఎమ్ఆర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎస్వీ యూనివర్సిటీ ఉపకులపతి తాత నర్సింహారావును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఇటీవల ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తాత నర్సింహారావుకు అసోసియేషన్ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి, కార్మికుడు సమిష్టిగా కృషి చేయాలని, ఎన్ఎమ్ ఆర్ సిబ్బందికి తగిన గౌరవం, సహకారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు జి. జయ చంద్రబాబు మాట్లాడుతూ ఎన్ఎమ్ఆర్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో ఉపకులపతి చూపుతున్న చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి సిద్దయ్య, కార్యవర్గ సభ్యులు, ఎన్ఎమ్ఆర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వాహనాల వేలం వాయిదా..

విశాలాంధ్ర-వి.కోట: మండల కేంద్రం లోని అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమ మధ్యం తరలిస్తూ పట్టుబడిన ఐదు ద్విచక్ర వాహనాలతో పాటు ఒక లగేజ్ ఆటోను ఈ నెల 15 వ తేదీన పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు కొన్ని రోజుల క్రితం వివిధ పత్రిక ల్లో వార్తల ద్వారా తెలియజేశామని అయితే ప్రస్తుతం కొన్ని కారణాల వల్ల వేలం వాయిదా వేస్తున్నట్లు సి.ఐ. సోమశేఖర్ రెడ్డి తెలిపారు. మరు వేలం నిర్వహించే తేదీని పత్రికల ద్వారా తెలియజేస్తామన్నారు.

విద్యార్థులకు కళా చిత్ర పురస్కారాలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం మన్నారు పోలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాచిత్ర పురస్కారాలను జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, శ్రీసిటీ ఎండి డాక్టర్ రవి సన్నారెడ్డి అందజేశారు. సోమవారం సాయంత్రం పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో రామిశెట్టి మోనిక 20వేలు నగదు, వేలూరు చేతన 15 వేలు, గులపాల కీర్తి పది వేలు నగదు, పురస్కారాలు అందుకున్నారు. ఆర్ ఎం ఆంజనేయులు, రాజమనెమ్మ, ఆర్ఎంఎస్ ప్రకాష్ బాబు, స్వరాజ్యలక్ష్మి స్మారకంగా కళాచిత్ర అవార్డులు అందజేశారు. ప్రతి ఏడాది ఇలా అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్ఎంవి భాస్కర్ బాబు రాసిన కవిత్వం 'మూడో కన్ను' కవితా సంపుటిను రవి సన్నారెడ్డి ఆవిష్కరించారు. తొలి కాపీ కలెక్టర్ వెంకటేశ్వర్ అందుకున్నారు. సాహితీ వేత్త పల్లేటి బాలాజీ పుస్తక పరిచయం చేశారు. సభను ఉద్దేశించి కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రసంగిస్తూ, ఈ పురస్కారాల స్ఫూర్తితో ఇంకా బాగా చదువుకోవాలని మంచి ఫలితాలు సాధించాలని చెప్పారు. రవి సన్నారెడ్డి మాట్లాడుతూ బాగా చదువుకున్న వారికి శ్రీ సిటీ ఉపాధి ఇస్తుందని అన్నారు. వచ్చే ఏడాది నుంచి కళాచిత్రతో పాటు తాను మూడు పురస్కారాలు అందజేస్తానని ప్రకటించారు. ఆర్డీవో కిరణ్మయి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ పాఠశాల ప్రాంగణం అంతా పరిశీలించి అసంపూర్తిగా ఆగిపోయిన 8 గదులు పూర్తి కావడానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడారు. మన్నారుపోలూరు గ్రామస్థులు శ్మశాన స్థలం సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే పరిష్కరించాలని ఆర్డిఓ, తహసీల్దార్ లను ఆదేశించారు.

చేనేతలను ఆర్థికంగా ఆదుకుంటాం

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని చేనేతలను కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటోందని హ్యాండ్లూమ్ హౌస్ ఎడి. రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం స్థానిక చేనేత భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ఆర్థికంగా సహాయం చేయడానికి సుముఖంగా ఉందని తెలిపారు ప్రస్తుతం జీఎస్టీ వచ్చినప్పటి నుంచి 18 శాతం నుంచి ఐదు శాతాన్ని తగ్గించడంతో మన రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలు చేనేత వస్త్రాలను ధరించి మనం తయారు చేసిన దుస్తులనే మన వాడుకోవడం వలన ఆర్థికంగా అభివృద్ధి చెందామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును వెంటనే అమలు చేయాలని చేనేత కార్మికులకు గృహ నిర్మాణాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వాళ్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కి సంబంధించి యోగానంద ఏడి. ఇండస్ట్రీస్ ఏ డి. వెంకట్ రెడ్డి. చేనేత కార్మికుల అధ్యక్షులు బాలాజీ. మాజీ ఎంపీపీ షణ్ముగ వర్మ కార్వేటి నగరం మండలం చేనేత కార్మికులు. పెనుమూరు మండల చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ల సమ్మెకు హెల్త్ సిబ్బంది మద్దతు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఎంబిబిఎస్ డాక్టర్ల సమ్మెకు మద్దతుగా ఆరోగ్య శాఖ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని సోమవారం పీహెచ్సీ ఎదుట ధర్నా చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ పీజీ లో 18 శాతం ఉన్న రిజర్వేషన్ను ఐదు శాతానికి తగ్గించారని దీనివలన ఎంబిబిఎస్ చేసినటువంటి వారు పీజీ చేయాలంటే కుదరదని ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన విధంగానే తమకు కూడా రిజర్వేషన్లు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో భాగంగా ఇతర సిబ్బందికి ఇచ్చే విధంగానే ప్రమోషన్లలో తమకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, 104 సిబ్బందికి ఇవ్వాల్సినటువంటి అలవెన్సులు ఇవ్వాలని, ఎంబీబీఎస్ డాక్టర్లు చేస్తున్న సమ్మెకు తమ మద్దతు తెలియజేస్తున్నట్లు వారు తెలియజేశారు.

తల్లి ఆవేదనకు స్పందించిన ఐసిడిఎస్

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: వివిధ దినపత్రికల ద్వారా బాలుడు వెంకటేష్ ఎదుర్కొంటున్న లివర్ సమస్య పై ప్రచురించిన వార్తకు స్పందనగా ఐసిడిఎస్ శాఖ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆ శాఖకు సంబంధించిన అధికారులు సచివాలయ అధికారులతో కలిసి గ్రామంలో బాలుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామంలో ప్రజలను విచారించడం ద్వారా పూర్తి వివరాలు తెలుసుకొన్నారు. నివేదికను జిల్లా ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డి సి పి యు కౌన్సిలర్ ఉష , పంచాయతీ సెక్రెటరీ శిరీష, మహిళ పోలీస్ జయశ్రీ, వెల్ఫేర్ అసిస్టెంట్ జనార్ధన్, అంగన్వాడీ టీచర్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరజాక్షల రెడ్డి, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్, గ్రామ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణ వాయిదా వివరాల పోస్టర్ ఆవిష్కరణ

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం డిజిటల్ చెల్లింపుల అవగాహన

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ సోమవారం తన కార్యాలయ ఛాంబర్లో స్త్రీనిధి రుణ వాయిదా వివరాల పోస్టర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ద్వారా స్త్రీనిధి సభ్యులు తమ రుణ వాయిదాలను సులభంగా అర్థం చేసుకోవడం, యాప్ ద్వారా డిజిటల్ పేమెంట్ చేయడం ద్వారా సమయానుసారంగా చెల్లింపులు పూర్తి చేయగలుగుతారని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంలో డిఆర్డిఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డా. ప్రభావతి మాట్లాడుతూ.. స్త్రీనిధి ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన మరింత బలోపేతం కావాలంటే రుణ వాయిదాలను సమయానికి చెల్లించడం అత్యవసరం అన్నారు. పోస్టర్‌లో చూపిన సూచనలను అనుసరించి ప్రతి సభ్యురాలు యాప్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేయాలని అలాగే, ప్రతి గ్రామంలో సచివాలయం, జనసంచారం ఎక్కువగా ఉండే చోట పోస్టర్‌లు అంటించేలా సీసీ, మండల ఏపీఎంలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఏజీఎం హేమంత్ కుమార్, ఎల్డిఎం రవి కుమార్, స్త్రీనిధి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యంపై వైసీపీ నాయకులు నిరసన చేయడం హాశ్యాస్పందం

టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష

విశాలాంధ్ర-పుంగనూరు: టిడిపి మైనార్టీ నాయకులు పట్టణ 5 మాన్ కమిటీ సభ్యులు భాష సోమవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిక్కర్ స్కాం నిందితు లు వైసిపి నాయకులు నారా సారా కల్తీ మధ్యమంటూ ర్యాలీ చేయడం చూస్తూ పట్టణానికి సంతకు వచ్చిన ప్రజలంతా సిగ్గుపడుతున్నారన్నారు దొంగ దొంగ అన్నట్లు వారే దొంగలే వారే నిరసన కార్యక్రమం చేపట్టడం చాలా హాస్యాస్పందంగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు కల్తీ మధ్యలో అరెస్ట్ అయినా వైసీపీ నాయకులే దక్షిణాఫ్రికాలో లిక్కర్ వ్యాపారాలు చేస్తూ కల్తీ మద్యంతో కోట్లు గడించిన వ్యక్తి మా పార్టీలో చేరి ఇక్కడ రాష్ట్రంలో కల్తీ మద్యం తయారు చేయడం జరిగిందన్నారు. మా ప్రభుత్వం కల్తీ మద్యం స్థావరాలను గుర్తించి దానికి కారణమైన వారిని అందరిని రాష్ట్రవ్యాప్తంగా అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు కానీ గత వైసిపి ప్రభుత్వం లో మద్యం దుకాణాల్లో విక్రయించిన జే బ్రాండ్స్ అన్ని నకిలీ మద్యానికి సంబంధించినవే పేద ప్రజల నుండి నకిలీ మద్యం విక్రయించే ఆనాడు 3000 కోట్ల రూపాయలు దండుకొని జైలు పాలైన సంగతి రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అంత తెలుసన్నారు వైసిపి రాష్ట్రంలో ప్రచారం చేసే నారా సారా గురించి ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదన్నారు.

పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేయు శానిటేషన్ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలలు జీతాలు చెల్లించాలని కొన్ని హాస్పిటల్లో వయోపరిమితి 50 సంవత్సరాల వచ్చిన కార్మికులను పని నుంచి తొలగించడానికి వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా నాయకులు భారతి అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి చంద్ర గౌరవ అధ్యక్షులు నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేయు కార్మికులకు పెండింగ్లో మూడు నెలలు జీతాలు ఉన్నాయని జీతాలకు సంబంధించి సంబంధించిన వైద్యాధికారులు స్పందించడం లేదని అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యంగా ఉన్నారని మూడు నెలలు వేతనాలు వేయకపోతే వారు ఏమి తిని బతకాలని వాపోయారు ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కావున జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాల్సి ఉన్నా ఇంతవరకు ఇవ్వలేదు పీఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు కావడం లేదు కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి చంద్ర ఏఐటియుసి జిల్లా నాయకులు రఘు రమాదేవి జయకుమారి లత శానిటేషన్ వర్కర్స్ జిల్లా నాయకులు కుమారు రాజేష్ భారతి నాగోమి సుజాత శాంతి రాజేశ్వరి పలువురు కార్మికులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యనేరం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పీహెచ్సీ పరిధిలో ఉన్న ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ నందు డిహెచ్ఈఓ కాంతమ్మ మాట్లాడుతూ పిసి-పిఎన్డిటి మీద, లింగ నిర్ధారణ చట్టరీత్యనేరం' అనే విషయంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిత్తూరు జిల్లాలో ఆడబిడ్డలశాతం గణనీయంగా తగ్గిందని, అమ్మాయి జన్మించేది సంపూర్ణంగ జీవించడానికేనని ఆడ, మగ తేడా వద్దు అని లింగ వివక్షతను అరికట్టాలి, సమాజానికి, కుటుంబానికి బాలిక ఒక ఆణి ముత్యం, నేటి ఆడపిల్లె రేపటి అమ్మ అని, ఈరోజు ఆడపిల్లను వద్దు అనుకుంటే రేపు మనసమాజము అమ్మలేని అనాథ అవుతుందని వివరించడం జరిగింది. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, అలాగే సీజనల్ వ్యాధుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో సిహెచ్ఓ సాయి దివ్య, ప్రిన్సిపాల్ సుమిత్ర, ఎస్ఎన్ కె.రాధకుమారి ఉపాధ్యాయులు, ఆశ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-తడ: తడ మండల పరిధిలోని అక్కంపేట మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న ఎఫ్ఏ2 పరీక్షా కేంద్రాన్ని తడ మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు తనిఖీలు చేపట్టారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా సోమవారం పరీక్షా కేంద్రాన్ని తనిఖీలు చేపట్టి పరీక్షలు సజావుగా జరిగేటట్లు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేటట్లు ఉపాధ్యాయులకు పలు సూచనలను అందజేశారు. ఈయన వెంట ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి ఉన్నారు.

బాలిక దినోత్సవంపై అవగాహన

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం కమ్మనపల్లి కేజీబివి స్కూల్ నందు సోమవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి అవగాహన సదస్సును ఏర్పాటు చేసి సంబంధిత స్కూలు విద్యార్థినీలకు భేటీ బచావో బేటి పడావో అన్న నినాదంపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని, మహిళలు లేనిదే సమాజం లేదని, దీన్ని ప్రతి ఒక్కరు తెలుసుకొని మెలగాలని, అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, మహిళలు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహములు నిరోధించుట, రక్తహీనతను గుర్తించి మసులుకొనుట, లింగ అసమానతలను తొలగించుట, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమనే విషయాలను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూప ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రగిరి పోలీసుల సమయస్ఫూర్తి..

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి పోలీసుల సమయస్ఫూర్తి ఓ ఆటో డ్రైవర్ ప్రాణం నిలిచింది. శ్రీనివాసమంగాపురం రైల్వే ట్రాక్ పై తిరుపతికి చెందిన ఆటోడ్రైవర్ దుర్గానాయక్ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఆటో డ్రైవర్ దుర్గా నాయక్ కుటుంబ సభ్యులకు, పోలీసులకు ఫోన్ చేసి చనిపోతున్నానని తెలుపుతూ సెల్ఫీ పంపడం జరిగింది. డైల్ 100 ద్వారా సమాచారం అందిన వెంటనే చంద్రగిరి పోలీసులు స్పందించి ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం, కానిస్టేబుల్స్ చిరంజీవి, కిరణ్, శ్రీను ఆటో డ్రైవర్‌ను రక్షించారు. సమయస్ఫూర్తితో ప్రాణం కాపాడిన చంద్రగిరి పోలీసులపై ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు.

పి.ఈ.ఎస్ మెడికల్ కాలేజ్‌లో ఎం.బి.బి.ఎస్ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-కుప్పం: పి.ఈ.ఎస్ మెడికల్ కాలేజ్, కుప్పంలో ఫస్ట్ ఇయర్ ఎం.బి.బి.ఎస్ (24వ బ్యాచ్) ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు మరియు కొత్తగా చేరిన విద్యార్థుల తల్లిదండ్రుల సాన్నిధ్యంతో ఘనంగా జరిగింది. కార్యక్రమం లో డీన్, ప్రిన్సిపాల్ డా. హెచ్.ఆర్. కృష్ణరావు స్వాగత ప్రసంగం అందించి, పి.ఈ.ఎస్ కళాశాల సాధించిన విజయాలు మరియు వైద్య విద్యలో ఉన్నతతకు యొక్క కట్టుబాటును వివరించారు. డా. ఎ.కె.కౌశిక్, ప్రొఫెసర్, కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఎస్ ఆర్ఎంసి, పి.ఈ.ఎస్ మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన పి.ఈ.ఎస్.లో గడిపిన తన విద్యార్థి దశ అనుభవాలను పంచుకుంటూ, కళాశాల అభివృద్ధి పట్ల గర్వాన్ని వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థుల ప్రయాణంలో సహనం మరియు నిరంతర అధ్యయనం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. డా. సురేష్ కృష్ణమూర్తి, మెడికల్ డైరెక్టర్, తన ప్రసంగంలో వైద్య వృత్తిలో అత్యవసరమైన మూడు సూత్రాలను గుర్తుచేశారు. డా. సుబ్రహ్మణ్య ఎన్.కే., మెడికల్ సూపరింటెండెంట్, వోట్ ఆఫ్ థ్యాంక్స్ అందించారు.

నకిలీ మద్యం అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్రంలో నకిలీ మద్యం అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ నాయకులు ఆరోపించారు. రాష్ట్రంలోని పలుచోట్ల నకిలీ మద్యం వ్యవహారాలు బయటపడుతున్న సందర్భంగా సోమవారం పార్టీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. శ్రీకాళహస్తిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు. టీడీపీ నాయకులు మద్యం తయారుచేసి ప్రజల ప్రాణాలను హరిస్తున్నరని ఆరోపించారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపి దోషులను అరెస్టు చేయించాలని... అధికారులు దాడులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంజూరు శ్రీనివాసులు, వాసుదేవ నాయుడు, హేమ భూషణ్ రెడ్డి, చంద్రయ్య నాయుడు, పఠాన్ ఫరీద్, మునికృష్ణ, ఉదయకుమార్, శరవణ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పాకాల: పాకాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందజేస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్ పర్సన్ కృష్ణమనేని సావిత్రి తెలిపారు. సోమవారం స్థానిక పట్టణంలోని సింగిల్ విండో కార్యాలయం లో సావిత్రి చేతుల మీదుగా రైతులకు రుణాలను అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాకాల వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులకు వ్యవసాయ తోడ్పాటు కోసం స్వల్పకాలిక రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, ఆస్తి తాకట్టు రుణాలు విరివిగా అందజేస్తున్నామని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలను పొందగోరు రైతులు సంబంధిత పత్రాలను కార్యాలయంలో సమర్పించి వెంటనే రుణాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ చక్రవర్తి, సీఈఓ మురళి, సూపర్వైజర్ దొరస్వామి,సింగిల్ విండో డైరెక్టర్లు ఆనంద్, కిరణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు యూరియా అందిస్తాం

విశాలాంధ్ర-ఓజిలి: అర్హులైన ప్రతి రైతుకు యూరియా అందించడం జరుగుతుందని కురగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అంకయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం కురగొండ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా పనిచేస్తుందని డాక్టర్ అంకయ్య తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి రైతుకు యూరియా అందిస్తామని ఆయన తెలియజేశారు. యూరియా తీసుకునే రైతు వారి ఒరిజినల్ ఆధార్ కార్డ్, పొలం మనకు సంబంధించిన పత్రాలను తీసుకొని రైతు సేవా కేంద్రం ఇన్చార్జిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కురగొండ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈవో రవీంద్రయ్య, కె.వి కృష్ణయ్య, సాయి దీపిక, టి.దయాకర్, జి.రజిని, టిడిపి నాయకులు సాయి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కృపా లక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీ ర్యాలీ

విశాలాంధ్ర-కార్వేటినగరం: జీడీ నెల్లూరు నియోజకవర్గంలో వైసిపి ఇన్చార్జ్ కృపా లక్ష్మి ఆధ్వర్యంలో కల్తీ మద్యంపై నిరసన, ర్యాలీ నిర్వహించారు. సోమవారం ఉదయం ఎంపీడీవో ఆర్చ్ నుండి ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు వీధికి ఒకటి చొప్పున ఉందని దుయ్యపట్టారు. కల్తీ మద్యంపై ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. అనంతరం ఎక్సైజ్ సీఐ శిరీష దేవికి కృపా లక్ష్మి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ నిరసన కార్యక్రమంలో వైసిపి శ్రీ రంగరాజపురం కన్వీనర్ మనీ, కార్వేటి నగరం సర్పంచ్ ధనంజయ వర్మ, మండల కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ ఉపాధ్యక్షులు ఇవి చందు రాజు, మునికృష్ణ, మురళి, వరాల్ రెడ్డి, శేషాద్రి, ధనశేఖర్ యాదవ్, కుప్పయ్య, కాలప్ప, దామోదర్ రెడ్డి, హమీద్, లోకనాథ నాయుడు, శివ ప్రకాష్, వైసిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

యువతకు హెచ్.ఐ.వి, మత్తు పదార్థాలపై అవగాహన

విశాలాంధ్ర-గూడూరు: జిల్లా ఎయిడ్స్, డ్రగ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు కామెల్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గూడూరు పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్ఈడీ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ సుహాసిని మాట్లాడుతూ హెచ్.ఐ.వి, ఎయిడ్స్, డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్త వహించాలని, వాటిపట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై వివరిస్తూ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. భారతి. పీఈటీ భాస్కర్, ఆదిశంకర కళాశాల ప్రిన్సిపాల్ అమర్నాథ్, ఎంఈవి,ఏఎన్ఎం, సురేష్, ఇందు, తదితరులు పాల్గొన్నారు.

మోదీ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్

విశాలాంధ్ర–గూడూరు: మోదీ అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలను తుంగలో తొక్కి, విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసేందుకు పన్నాగాలు పన్నుతున్న నరేంద్ర మోదీ ఏ మొహం పెట్టుకొని రాష్ట్ర పర్యటనకు వస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం, విశాఖ ఉక్కును ప్రైవేటీకరించాలని చూడడం, కడప ఉక్కును ప్రారంభించకపోవడం, తాగునీటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వంటి ఎలాంటి అభివృద్ధి పనులు చేయని నరేంద్ర మోదీ ఇంకా ఎవరిని మోసం చేయాలని వస్తున్నారని ప్రశ్నించారు. నరేంద్ర మోదీతో అంటకాగుతున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన హక్కులపై మాట్లాడాలని కోరారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించబోమని, కడప ఉక్కును ప్రారంభిస్తామని ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే పూర్తి చేయాలని, కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయకూడదని తెలిపారు. ఇన్నేళ్లు బిజెపితో అంటకాగిన వైసీపీ సైతం ప్రజల్లోకి వచ్చి రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని, రాష్ట్ర విభజన హామీలపై బీజేపీని ప్రశ్నించాలని కోరారు. ఈనెల 16 వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పలు ప్రాజెక్ట్ ల శంకు స్థాపనకు ప్రధాని మోదీ వస్తున్నారని, సీపీఐ ఆధ్వర్యంలో అడ్డుకుంటామన్నారు. రాష్ట్రానికి చెంబుడు నీళ్లు, మట్టి ఇచ్చిన నరేంద్ర మోదీ రాష్ట్రాన్ని మట్టుపెట్టారని, దీన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈనెల 15వ తేదీన గూడూరులో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఏ.ఐ.టి.యు.సి నియోజవర్గ కార్యదర్శి నారాయణ, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకులు సునీల్, మీరా భాయ్, వెంకటయ్య, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో పౌష్టికాహారంపై అవగాహన

విశాలాంధ్ర–పుత్తూరు: నారాయణవనం మండల పరిధిలోని వెలుగు ఆఫీస్ నందు తిరుపతి జిల్లా పిచ్చాటూరు సిడిపిఓ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో 8వ పోషకాహార మాసోత్సవం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు షేక్ రోఖాయ బేగం విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించు పోషణ వాటిక టీనేజ్ ప్రెగ్నెన్సీ బాల్య వివాహాలు గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన పౌష్టిక హారం పిల్లలు పుట్టినప్పటినుంచి మొదటి 1000 రోజులు గురించి అవగాహన కల్పించారు. మహిళా కమిషన్ మెంబర్ షేక్ రొక్కయ బేగం ఆడవారికి కిషోర్ బాలికలకు పిల్లలకు ఎక్కడ ఏ ఇబ్బంది జరిగినా తాను అండగా ఉంటానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం ధనుంజయ రెడ్డి, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సుజాత, ఎంఈఓ కోదండ నాయుడు, ఎంపీడీవో అరుణ హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్స్ బేబీ బజవతి సుమతి శ్రీదేవి కలపలత రాజేశ్వరి అంగన్వాడీ టీచర్స్ ఏఎన్ఎంఎస్ మహిళా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

విశాలాంధ్ర–చిల్లకూరు: గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలటూరు సుప్రజను సోమవారం, చిల్లకూరు మండల వెలుగు ప్రాజెక్ట్ అధికారి రత్నయ్య మరియు సిబ్బంది కలవకొండ లోని సుప్రజ ఇంటికి వెళ్ళి శాలువాలతో, పూల మాలల తో ఘనసన్మానం చేసి భవిష్యత్ లో మరెన్నో మంచి పదవులు పొందాలని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తిక్కవరం సచివాలయం అడ్మిన్ సెక్రెటరీ సుభాషిణి, కలవ కుండ సెక్రెటరీ మధుజ్యోతి, సిబ్బంది సుజిత్, మాలతి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. వెలుగు పథకం లో స్వయంసహాయకసంఘం సభ్యురాలుగా ప్రస్థానం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి మండల తెలుగుదేశం పార్టీ మహిళాధ్యక్షురాలుగా ప్రస్తుతం పనిచేస్తున్న తరుణంలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మద్దతుతో ముఖ్య నాయకులు తానంకి నానాజీ సూచనలతో, మండల టిడిపి అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి సహకారంతో తనకు పదవి లభించడం పట్ల నేలటూరు సుప్రజ హర్షం వ్యక్తం చేశారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర–తొట్టంబేడు: మండలంలో ఉన్న ఎల్ఐసి కాలనీ, రౌతు సూరమాల, శివనాథ పాలెం తదితర గ్రామాల లో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు భారతికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు శివకుమార్, శ్రీనివాసులు మాట్లాడుతూ మండలం లో ఇంటి స్థలాలు లేని పేదలు పనులు చేసుకుంటూ అద్దె ఇంట్లో కాపురం ఉంటున్నారని తెలిపారు. కొంతమంది అప్పు చేసి ఇల్లు కట్టుకొని 20 సంవత్సరాలు కావస్తున్నా వారికి పట్టాలు మంజూరు చేయ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్బమ్మ, పరశురామయ్య, ధనలక్ష్మి, వెంకటమ్మ, అమరావతి, కృష్ణయ్య పాల్గొన్నారు.

అబాకస్‌లో శ్రీ చైతన్య విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: పట్టణంలోని జయరాం రావు వీధిలో గల శ్రీచైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చెన్నైలో జరిగినటువంటి ఇంటర్నేషనల్ అబాకస్ కాంపిటీషన్లో పాల్గొని ఘన విజయం సాధించారు. సదరు అబాకస్ పోటీలలో యువనేష్ అనే విద్యార్థి రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. ప్రిన్సిపల్ చేతుల మీదుగా విజేతకు జ్ఞాపిక ప్రశంసా పత్రాన్ని ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి లత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నకిలీ మద్యాన్ని అరికట్టాలంటూ నిరసన

విశాలాంధ్ర–పుత్తూరు: తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా చేసి అన్ని ప్రాంతాల్లో కూడా టిడిపి నాయకుల చేతే తయారుచేసి ప్రజల ప్రాణాలని హరిస్తున్నటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం నగరి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఆర్.కె.రోజా నాయకత్వంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరిగాయి. నగరి ఎక్సైజ్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఎక్సైజ్ ఆఫీసర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో నగరి నియోజకవర్గంలోని ఐదు మండలాలు, రెండు మున్సిపాలిటీలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

'సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్'లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర–పలమనేరు: పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో సూపర్ జి.ఎస్.టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిస్టి పై తీసుకున్న నిర్ణయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలను ఆయన వివరించారు. అనంతరం అధికారులు అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను పరిశీలించారు. ఏయే ఉత్పత్తులపై ఎంత మేర జీఎస్టి తగ్గుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని వ్యాపారస్తులకు ఆయన సూచించారు. అనంతరం ఆయన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వి.రమణారెడ్డి, బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, నాయకులు కుట్టి, గిరి, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా పీర్, బిఆర్సి కుమార్, మదన్, కిరణ్, శ్రీధర్, అమరనాథ రెడ్డి, రూపేష్, సుధాకర్, జనసేన నాయకులు హరీష్, అరుణ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కేజీఆర్ సేవా సంస్థచే ప్రయోగశాల పరికరాలు వితరణ

విశాలాంధ్ర–సూళ్లూరుపేట: కోగిలి జయరామిరెడ్డి సేవా సంస్థ కోటపోలూరు సహకారంతో సోమవారం సూళ్లూరుపేటలో పూర్వ విద్యార్థుల నూతన కార్యవర్గ సభ్యుల కోరిక మేరకు ప్రయోగశాలకు కావలసిన పరికరములు బహూకరించారు. ఈ సమావేశంలో శ్రీ సిటీ అధినేత సన్నారెడ్డి రవి రెడ్డి, ఎల్ శ్రీనివాసులు, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కాపులూరు శ్రీనివాసులు రెడ్డి సంస్థ అధ్యక్షుడు సురేష్ రెడ్డిని అభినందించడం జరిగినది. డాక్టర్ సాయిరాం, శ్రీ కుమార్ రెడ్డి, అయితా శ్రీధర్, అనిల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఉస్మాన్ భాష, సంస్థ సభ్యులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నారపరెడ్డి ఉదయ్‌కుమార్, మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

దర్బార్ డాబా హోటల్ ప్రారంభం

విశాలాంధ్ర–పూతలపట్టు: పూతలపట్టు నియోజ కవర్గం బంగారుపాళ్యం మండలంలోని జాతీయ రహదారి లుకాస్‌పురం ఆర్.టి.ఓ. ఆఫీసు పక్కన సోమవారం ఉదయం దర్బార్ డాబా హోటల్‌ను ప్రదీప్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎంబి కుమార్ రాజా, మాజీ సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి, రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు సమ్మె నోటీసు

విశాలాంధ్ర–చిత్తూరు: రాష్ట్రంలోని మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ లోని పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, డ్రైవర్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రభుత్వం జాప్యం చేయడాన్ని నిరసిస్తూ, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం ఉదయం చిత్తూరు నగరపాలక సంస్థ అధికారులకు చిత్తూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది. యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు కోట్ల మంది ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా ఎవరు నిద్ర లేవక ముందే నిద్రలేచి నగరాన్ని, పట్టణాన్ని పరిశుభ్రం చేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం తగదన్నారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మణి, దాసరి చంద్ర, రఘు, మున్సిపల్ కార్పొరేషన్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, జయశంకర్, లోకనాథం, వినాయక, ఈశ్వర్, ప్రవీణ్, సుగుణ, సుకన్య, బుల్లెమ్మ, గోవిందస్వామి, బాబు, వినాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

138వ జీవో ప్రకారం జీతాలు చెల్లించాలి

ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ ధర్నా

విశాలాంధ్ర–తిరుపతి కలెక్టరేట్: ఏఐటీయూసీ అనుబంధమైన మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ పాల్గొని మాట్లాడుతూ.. 138వ నెంబర్ జీవో ప్రకారం పారిశుద్ధ్య, సెక్యూరిటీ కార్మికులకు నెలకు రూ 18,600 వేతనం చెల్లించవలసిన అవసరం ఉన్నట్టు తెలిపారు. కానీ, కాంట్రాక్టర్లు తక్కువ జీతాలు ఇచ్చి, ఈఎస్ఐ, పిఎఫ్ పింఛన్లు సమర్పించకపోవడం ద్వారా కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్.డి.రవి, మహేంద్ర తదితర నాయకులు మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు ఈ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యా యని, కొత్త కాంట్రాక్టర్ ద్వారా కూడా జీతాలు జారీ చేయడం, ఖాళీలను భర్తీ చేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు. ధర్నా అనంతరం, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కి సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్ట మహేంద్ర, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్ కుమార్, నగర ఆఫీస్ బేరర్స్ వెంకటేష్, జిల్లా అధ్యక్షులు నరసింహులు, నాయకులు కిషోర్, వరలక్ష్మి, పద్మ, నాగభూషణం, సుశీల, సులోచన, సునీల్, వనజ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే కురుగొండ్ల



విశాలాంధ్ర–వెంకటగిరి: వెంకటగిరి పట్టణ కార్యాల యం నందు ప్రజాదర్బార్‌లో శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించిన ఆయన ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆ అర్జీలను అందజేశారు. గడువు లోపల ప్రజల సమస్యలను తీర్చాలని ఆదేశించారు వెంకటగిరి–గూడూరు రోడ్డు మరమ్మతులు త్వరలోనే ప్రారంభమై పూర్తవుతాయని తెలిపారు. కార్యక్రమంలో పలువురు తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకొని వచ్చారు. మున్సిపల్ కమిషన వెంకటరామిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం, పట్టణ అధ్యక్షులు, అవ్వారి సత్యనారాయణ రాష్ట్ర చేనేత డైరెక్టర్ గంగాధరం, పట్టణ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జీలు, ఎంపీడీవో గుణశేఖర్, ఎమ్మార్వో నరసింహారావు, అన్ని శాఖల అధికారులు, మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అర్జీదారులు పాల్గొన్నారు.

ఆక్రందన సభకు భారీగా తరలిరండి

సభ అడ్డుకుంటే అభాసు పాలే : మామిడిరైతు సంఘం నేతలు

విశాలాంధ్ర - చిత్తూరు : బంగారుపాలెంలో ఈనెల 15వ తేదీన మామిడి రైతు సంఘం,ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆక్రందన సభకు మూడు జిల్లాల నుండి విశేష స్పందన వస్తున్నట్లు సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు టి.జనార్ధన్,సి.మునీశ్వర్ రెడ్డి,కార్యదర్శి, బి.శ్రీనివాసులు, కోశాధికారి పి. ఎల్.సంజీవరెడ్డిలు, పేర్కొన్నారు. సోమవారం ఆక్రందన సభ విజయవంతం కోసం పి.కొత్తకోట, పూతలపట్టు, యాదమరి మండలం కొట్టాల గ్రామాలలో వారు విస్తృతంగా పర్యటించి రైతులను కలసి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల్లో స్పందన అమోఘంగా ఉందని బంగారుపాలెం లో జరిగే ఆక్రందన సభ పెద్ద ఎత్తున జయప్రదం కావడం ఖాయమని పేర్కొన్నారు. రైతులు, తాము సరఫరా చేసిన మామిడి బిల్లుల ఆలస్యం కావడానికి ప్రభుత్వంతో పాటు గుజ్జు ఫ్యాక్టరీ యజమానులే ప్రధాన బాధ్యతగానే భావిస్తున్నారని తెలిపారు. గుజ్జు ఫ్యాక్టరీలకు ప్రభుత్వ పెద్దల నుండి పరోక్ష సహకారము ఉండడంతోనే రూ 8 చెల్లించడంలో తీవ్ర ఆలస్యం చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వం 40 మంది ప్రయోజనాల కోసం 40 వేల మంది రైతుల ప్రయోజనాలు తాకట్టు పెట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడే ఏ ప్రభుత్వమైనా, శక్తులైనా దీర్ఘకాలం మనుగడ సాధించలేవని అన్నారు. కొందరు నేతలు రైతుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. అలాంటి వారిని ఎండగట్టేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. బుధవారం జరిగే ఆక్రందన సభ కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు తాము ఫ్యాక్టరీలకు, ర్యాంపులకు, మార్కెట్ యార్డులకు సరఫరా చేసినటువంటి మామిడి బిల్లులు, రశీదుల వివరాలు మొత్తం తీసుకుని వచ్చిన రాష్ట్ర నేతల సమక్షంలో వాటిని సమీక్షించి..తదుపరి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. ఆక్రందన సభ అడ్డుకోవడానికి కొందరు కుయుక్తులు పన్నుతున్నారని వారికి రైతులే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. రైతులతో పెట్టుకుంటే ఎవరికైనా నిప్పుతో చెలగాటమేనని గుర్తుంచుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చేర్మన్, రాజారత్నం రెడ్డి, రైతు నాయకులు, చెంగల్ రెడ్డి, నరసింహులు నాయుడు, జ్ఞానశేఖర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

టీటీడీకి భారీ విరాళాలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : హైదరాబాద్ కు చెందిన ఏడీవో ఫౌండేషన్ అనే ఎన్జీవో సంస్థ సోమవారం టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.75 లక్షలు విరాళంగా అందించింది.ఆ తర్వాత గుంటూరుకు చెందిన సింహాద్రి వెంకట శివ ప్రసాద్ అనే భక్తుడు టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సోమవారం రూ.10,00,116 విరాళంగా అందించారు. మరో భక్తుడు బెంగుళూరుకు చెందిన ఎం.రాకేశ్ రెడ్డి అనే భక్తుడు సోమవారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ. 10 లక్షలు విరా ళంగా అందించారు.ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీని అందజేశారు.

టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అనే భక్తుడు ఆదివారం రాత్రి టీటీడీ ఎస్వీ విద్యాదానం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతిలోని టిటిడి అదనపు ఈవో క్యాంపు కార్యాల యంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం చెక్ ను అందజేశారు.

అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూ పాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ పీజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజిఆర్ఎస్ లో వచ్చే అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిఆర్ఓ నరసింహులుతో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -162, పంచాయతీ రాజ్ -19, కుటుంబ సంక్షేమ శాఖ -6, సెర్ప్ -17, పోలీస్ శాఖ -14, సర్వే శాఖ -13, అటవీ శాఖ -1, వ్యవసాయ శాఖ -1, పౌర సరఫరాలు -7, గ్రంథాలయ శాఖ -2, పాఠశాల విద్యా శాఖ -10, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -6, సమగ్ర శిక్ష అభియాన్ -1, తుడా -1, హౌసింగ్ -3, టిటిడి -4, జల వనరుల శాఖ -3, గ్రామ/వార్డు సచివాలయ శాఖ -1, ఏపీఐఐసీ -1, గిరిజన సంక్షేమశాఖ -3, వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ -2, సాంఘిక సంక్షేమ శాఖ -2, రుయా -1, విద్యుత్ శాఖ -3, పంచా యితీ రాజ్ ఇంజనీరింగ్ -1, రూరల్ డెవలప్మెంట్ -3, ఆర్టీసీ -1, మార్కెటింగ్ శాఖ -1, లీడ్ బ్యాంక్ -1 మొత్తం 290 అర్జీలు వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఔషధ మొక్కలతో మెరుగైన అవకాశాలు

- సీఈఓ ఆవుల చంద్రశేఖర్ వెల్లడి

విశాలాంధ్ర - తిరుపతి : ఔషధ మొక్కల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ అన్నారు. శ్రీవెంకటేశ్వర ఆర్ట్స్ కాలేజీ (అటానమస్) బోటనీ విభాగంలో సోమవారం ఆయన అతిథి ఉపన్యాసమిచ్చారు. "ఔషధ మొక్కలు - ఉపాధి అవకాశాలు" అనే అంశంపై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యతను గురించి చక్కగా వివరించారు. ఈ రంగంలో విద్యార్థులు, పరిశోధకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిఈఓ ఆవుల చంద్రశేఖర్ తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరావు, బోటనీ విభాగాధిపతి ఏ. సురేఖ, పూర్వ అధిపతి డాక్టర్ ఎం. నాగరాజు, ఫ్యాకల్టీలు డాక్టర్ ఎం. సుధాకర్, డాక్టర్ కె. సుజాత, ఎస్.వి ఆయుర్వేద కళాశాల సహాయ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. పవన్ కుమార్, శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరంఔషధ మొక్కల పెంపకానికి అనువైన స్థలాన్ని కాలేజీ ప్రాంగణంలో సీఈఓ ఆవుల చంద్రశేఖర్ పరిశీలించారు. హెర్బల్ గార్డెన్ ను కూడా ఇక్కడ అభివృద్ధి చేయవచ్చని సూచించారు. ప్రాంగణంలో ఇప్పటికే ఉన్న మొక్కలను గుర్తించి వాటికి సంఖ్యలు కేటాయించాలని, రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఔషద మొక్కలు, హెర్బల్ నర్సరీ ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలను పంపితే, ఆ ప్రాజెక్టుకు రూ. 6.25 లక్షల నిధులను మంజూరు చేయడానికి సీఈవో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు సీఈవో ఆవుల చంద్రశేఖర్ అతిథి ప్రసంగం ఎంతో విలువైందన్నారు. ప్రత్యేకించి బోటనీ విభాగానికి, విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుం దన్నారు. ఔషధ మొక్కల విలువను గుర్తించేలా, ఆధునిక విజ్ఞానాన్ని ఉపాధి అవకాశాలను వివరించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

అక్రమ టపాసుల గోదాం బట్టబయలు

- రూ.5 లక్షల విలువైన టపాసులు స్వాధీనం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తనపల్లి గ్రామంలో భారీ స్థాయిలో అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులను పోలీసులు బట్టబయలు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. అక్టోబర్ 12వ తేదీ రాత్రి తిరుచానూరు సీఐ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు సమాచారంతో తనపల్లి గ్రామంలో ప్రత్యేక దాడులు చేపట్టారు. ఈ దాడిలో గ్రామంలోని ఓ రేకుల షెడ్‌లో కొల్లు దామోదరరెడ్డి (63), తండ్రి లేట్ చెంగారెడ్డి, చిగురవాడ గ్రామం, తిరుపతి రూరల్ మండలానికి చెందిన వ్యక్తి అక్రమంగా టపాసులను నిల్వ ఉంచుతున్నట్లు గుర్తించారు. దామోదరరెడ్డి తమిళనాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి టపాసులను ఎటువంటి లైసెన్స్ లేకుండా తెప్పించి, వాటిని తనపల్లి గ్రామంలోని షెడ్‌లో నిల్వ ఉంచి విక్రయానికి సిద్ధం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నివాస ప్రాంతాల మధ్యలో భద్రతా చర్యలు లేకుండా టపాసులు నిల్వ ఉంచడం ప్రమాదకరమని, అందు వల్ల వాటిని స్వాధీనం చేసుకున్నామని సీఐ వివరించారు. దాడిలో పోలీసులు సుమారు రూ.5 లక్షల 39 వేల రూపాయల విలువైన వివిధ రకాల టపాసులను స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడులో నుండి చట్టవిరుద్ధంగా రవాణా చేయబడ్డ టపాసులుగా నిర్ధారించారు. ఈ ఘటనపై తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అక్రమంగా టపాసులు నిల్వ ఉంచడం ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చర్య. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సునీల్‌కుమార్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో తిరుచానూరు ఎస్సై అరుణ సిబ్బంది పాల్గొన్నారు.